నవభారత్
1989

1-6-89 విడుదల
యండమూరి వీరేంద్రనాథ్
రుద్రనేత్ర
వెల: 36 రూపాయలు

1-6-89 విడుదల
యండమూరి వీరేంద్రనాథ్
రుద్రనేత్ర
వెల: 36 రూపాయలు

1-6-89 విడుదల
యండమూరి వీరేంద్రనాథ్
రుద్రనేత్ర
వెల: 36 రూపాయలు

1-6-89 విడుదల
యండమూరి వీరేంద్రనాథ్
రుద్రనేత్ర
వెల: 36 రూపాయలు

NAVA BHARAT
BOOK HOUSE
Karl Marx Road, Vijayawada-2

అన్ని బుక్ స్టాల్స్‌లో లభించును

# తెర తీసి చూడు...

ఆ రోజు చక్రవర్తికీ, నాకూ చాలా సేపు వాదోపవాదాలు జరిగాయి.

"రచయితగా నేను సంపాదిస్తున్న డబ్బును, కీర్తిని చూసి అసూయతో నన్ను విమర్శిస్తున్నావే తప్ప నీ వాదనలో అర్థం లేదు" అన్నాడు చక్రవర్తి చివరికి. నాకు ఒళ్లు మండింది ఆ మాటలతో. బాల్యం నుండీ స్నేహితుడు చక్రవర్తి నాకు. ఇదా వీడు నన్ను అర్థం చేసుకున్నది!

"రచయితగా నువ్వు డబ్బు సంపాదిస్తున్నావంటే అంగీకరిస్తాను కాని, కీర్తిని సంపాదిస్తున్నానుకుంటే అది కేవలం నీ భ్రమ. నీ రచనలు సమాజానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయని ఒక్కసారైనా ఆత్మ విమర్శ చేసుకున్నావా? మానవత్వపు విలువలను, నైతిక ధర్మాలను విస్మరింపచేస్తూ యువతీ యువకుల మనస్సులను



కలుషితం చేస్తున్నది నీ సాహిత్యం. సమాజానికి హితవు బోధించవలసినది సాహిత్యం అంటే, ఆ సూత్రాన్ని నువ్వు నిర్లక్ష్యం చేసి సంఘానికి తీరని ద్రోహం చేస్తున్నావు. యువతను కర్తవ్యం నుండి, బాధ్యతల నుండి దారి మళ్లించి వాళ్లను అందమైన వూహా లోకాల్లో విహరింపచేస్తున్నావు. నువ్వు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా నా అభిప్రాయం యిదే!"

నా మాటలకు ముఖం మాడ్చుకున్నాడు చక్రవర్తి. ఆ తర్వాత లేచి వెళ్ళిపోయాడు. నవ్వుకున్నాను నేను. నిజం నిష్ఠూరంగానే వుంటుంది మరి! అయినా మా యిద్దరికీ యిది మామూలే. ఇద్దరం కలిసినప్పుడల్లా యిలా వాదించుకోవడం, వెంటనే దాన్ని మర్చిపోయి స్నేహితుల్లా కలిసిపోవడం అలవాటే! అయినా నేను అంత సూటిగా, నిర్మొగమాటంగా మాట్లాడి వుండకూడదేమో అనిపించింది చక్రవర్తి వెళ్లిపోయాక. ఎంత స్నేహితుడైతే మాత్రం నొచ్చుకోకుండా వుంటాడా?

* * *

తలుపు దబదబా తడుతున్న శబ్దం విని నిద్ర మేల్కొన్నాను. లైటు వెలిగించి టైం చూశాను. పన్నెండు కావస్తోంది. ఇంత రాత్రప్పుడు ఎవరై వుంటారా అనుకుంటూ వెళ్లి తలుపుతీశాను. ఎదురుగా చక్రవర్తి. చాలా ఆందోళనగా వున్నాడు మనిషి.

"ఏమిట్రా యింత వేళప్పుడు వచ్చావు?" ఆశ్చర్యంగా అడిగాను. "రవిని పోలీసులు పట్టుకెళ్లారట. ఏదో వీడియో పార్లర్‌లో బ్లూ ఫిల్మ్ చూస్తుంటే అందరినీ త్రీ టవున్ స్టేషన్లో మూసేశారు. ఆ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మనోహరం నీకు మంచి ఫ్రెండు గదా! వెళ్లి విడిపించుకొద్దాం పద" కంగారుగా అన్నాడు చక్రవర్తి. రవి చక్రవర్తి పెద్ద కొడుకు. పదహారేళ్ల కుర్రాడు. ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు.

మనోహరంతో మాట్లాడి రవిని స్టేషన్ నుంచి విడిపించుకొని బయటకు వచ్చాము. ఏడుపొక్కటే తక్కువ రవికి. తలెత్తి మా ముఖాలు చూడటానికి కూడా జంకుతున్నాడు.

"రవీ! చదువుకోవలసిన వయసులో యిలాంటి ఆలోచనలు ఎందుకొచ్చాయి? స్నేహితులు బలవంతం చేసి తీసికెళ్లారా?" అనునయంగా అడిగాను. కాసేపు ఏమీ మాట్లాడలేదు రవి. తర్వాత మెల్లగా అన్నాడు.

"ఎవరూ బలవంతం చేసి తీసికెళ్లలేదు అంకుల్! నాకై నేనే వెళ్లాను. ఈ రోజు నేను చదివిన ఒక నవల్లో బ్లూ ఫిల్మ్‌ను గురించి, అందులోని దృశ్యాలను గురించి ఎంతో వివరంగా వ్రాశారు. ఆ నవల చదివిన తర్వాత అలాంటి చిత్రాలు చూడాలని నాలో ఆసక్తి కలిగింది. అందుకే ధైర్యం చేసి వెళ్లాను" అన్నాడు.

"ఏం నవల అది?" యథాలాపంగా అడిగాను.

"తెర తీసి చూడు" గొణిగాడు రవి. తలెత్తి చక్రవర్తి ముఖంలోకి చూశాను. తెల్లగా పాలిపోయి వుంది వాడి ముఖం! ఆ నవల వ్రాసింది చక్రవర్తి!

— ఇ.టి.రామారావు

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 9-6-89